

21 నుంచి ఆలయ వార్షికోత్సవం

వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు గ్రామ దేవత శ్రీ కట్లమ్మ తల్లి ఆలయ 26వ వార్షిక మహోత్స వాలను 21,22 తేదీల్లో నిర్వహించనున్నట్లు దేవ స్థాన అభివృద్ధి కమిటీ తెలిపింది.



నిమ్మకాయల ధరలు

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4000, గరిష్ట ధర రూ.6500, మోడల్ ధర రూ.5000 వరకు పలికింది.



నేటి నుంచి ఏపీఈఏపీ సెట్

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీ ఈఏపీ సెట్–2024) గురువారం నుంచి ప్రారంభం కానుంది. -10లో▸

న్యూస్‌రీల్

నేడు బీసీజీ వ్యాక్సినేషన్

నరసరావుపేట: జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి వెల్లడించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 60ఏళ్లకు పైబడిన వ్యక్తులు, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు, ఐదేళ్లలో క్షయవ్యాధికి గురైన వారు, రెం డేళ్ల నుంచి క్షయ వ్యాధిగ్రస్తునితో కలిసి నివ సించే వారికి, బాడీ మాస్ ఇండెక్స్ 18లోపు ఉన్నవారికి, పొగతాగే అలవాటు ఉన్న పైన తెలుపబడిన ఆరు విభాగాలకు చెందిన వారికి టీకా వేయనున్నట్టు వివరించారు. ఈ టీకా అత్యంత సురక్షితమైందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి అర్హులైన వారిని ఇప్పటికే గుర్తించారని వెల్లడించారు. ఈ టీకా తీసుకున్నందు వల్ల భవిష్యత్తులో క్షయ వ్యాధి నుంచి రక్షణ పొందగలుగుతారని వివరించారు.

ప్రత్తిపాడులో 65.8 మి.మీ వర్షం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు అత్యధికంగా ప్రత్తిపాడు మం డలంలో 65.8 మిల్లీమీటర్ల వర్షం పడగా, అత్యల్పంగా చేబ్రోలు మండలంలో 1.6 మి.మీ వర్షం పడింది. సగటున 17.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. తెనాలి మండలంలో 65 మి.మీ., ఫిరంగిపురం 46.2, మంగళగిరి 26.2, పెదనందిపాడు 18.2, గుంటూరు పశ్చిమ 16.8, కాకుమాను 16.6, దుగ్గిరాల 14.6, పొన్నూరు 10, వట్టిచెరుకూరు 8.8, కొల్లిపర 5.8, మేడికొండూరు 5.6, తాడేపల్లి 5.4, తుళ్ళూరు 2, గుంటూరు తూర్పులో 1.6 మి.మీ చొప్పున వర్షం పడింది. మే 15వ తేదీ వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 30.1 మి.మీ కురవాల్సి ఉండగా, ఇప్పటి వరకు 42.9 మి.మీ వర్షపాతం నమోదైంది.

పలు రైళ్లు రద్దు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఇంజినీరింగ్ పనులు జరుగు తున్న నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేసినట్టు డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ బుధవారం వెల్లడించారు. రైలు నంబర్ 17282 నర్సాపూర్–గుంటూరు, 17281 గుం టూరు–నర్సాపూర్, 17329 హుబ్లి–విజయ వాడ, 17251 గుంటూరు–కాచిగూడ, రైళ్ళను ఈనెల 16 నుంచి 31 వరకు రద్దు చేసినట్టు తెలిపారు. రైలు నంబర్ 17330 విజయ వాడ–హుబ్లి, 17252 కాచిగూడ–గుంటూరు, 07577 కాచిగూడ–మెదక్, 07578 మెదక్–కా చిగూడ రైళ్ళను ఈనెల 17 నుంచి జూన్ 1 వరకు రద్దు చేసినట్టు వెల్లడించారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుద లవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 807.00 అడుగుల వద్ద ఉంది.

నేటి నుంచి రాష్ట్రస్థాయి నాటికల పోటీలు

తెనాలి: నాటికల పండుగకు ముహూర్తం సమీ పించింది. అటు వేసవి ఎండలు, ఇటు ఎన్నికల నడుమ గడిపిన కళాభిమానులకు నాలుగురోజులపాటు ఆటవిడుపుగా నాటి కలను తిలకించే అవకాశం కలిగింది. కొలం కపురి నాటక కళాపరిషత్, కొలకలూరు, వైకే నాటక కళాపరిషత్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో దశమ ఆహ్వాన నాటికల పోటీలు–2024 కొలకలూరులో గురువారం ఆరంభం కానున్నాయి. గ్రామంలోని చిన్న రథశాల వద్ద నాలుగురోజులపాటు జరిగే నాటికల పోటీలను తొలిరోజున సాయంత్రం 6.45 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభి స్తారు. గ్రామానికి చెందిన కారంపూడి వెంక ట్రావు, వైకే నాటక కళాపరిషత్ అధినేత బొ ప్పన నరసింహారావు జ్యోతిప్రజ్వలన చేస్తారు. ప్రారంభ సభకు పరిషత్ గౌరవాధ్య క్షుడు వైఎస్‌కేఎస్ స్వామి అధ్యక్షత వహిస్తారు. లంకా లక్ష్మీనారాయణ, జాగర్లమూడి శ్రీనివాస్ మాట్లాడతారు. ఇదే వేదికపై ప్రముఖ నటుడు, దర్శకుడు కరణం సురేష్ జ్ఞాపకార్థం ఏటా ప్రదానం చేస్తున్న సవ్యసాచి అవార్డును ఏలూరుకు చెందిన నటుడు, దర్శ కుడు జనాబ్ ఎండీ ఖాజావలికి ప్రదానం చేస్తారు. యడ్లపాడుకు చెందిన రంగస్థల నటుడు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయ రావులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని పరి షత్ అధ్యక్షుడు గోపరాజు రమణ తెలిపారు. సభకు ముందు కళాంజలి, హైదరాబాద్ వారి 'రైతేరాజు' నాటిక, సభానంతరం ఉషోదయా కళానికేతన్, కట్రపాడు వారి 'విముక్తి' నాటిక లను ప్రదర్శిస్తారని వివరించారు.






ఘోర ప్రమాదం

ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూరుకు వచ్చి ఆనందంగా తిరిగి బస్సులో వెళ్తున్న ఆ కుటుంబాల్లో టిప్పర్ రూపంలో ఎదురొచ్చిన మృత్యువు పెను విషాదం నింపింది. ట్రావెల్స్ బస్సు–టిప్పర్ ఢీకొన్న ఘటనలో మంటలు ఎగసి రెండు వాహనాలు కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లతోపాటు బస్సులోని ఎనిమిదేళ్ల చిన్నారి సహా నలుగురు ఆహుతయ్యారు. ఈ హృదయ విదారక ఘటన మంగళవారం అర్ధరాత్రి పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామ సమీపాన జరిగింది. పలువురు క్షతగాత్రులయ్యారు. కొందరు జీజీహెచ్‌లో, మరికొందరు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. ప్రమాద తీవ్రతకు అద్దంపట్టే చిత్రాలివి..

- చిలకలూరిపేట, సాక్షి ఫొటో గ్రాఫర్ గుంటూరు

తెలుగుదేశం ధ్వంస రచన

- కొనసాగుతున్న 'పచ్చ ఫ్యాక్షన్' దౌర్జన్యకాండ
- వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు
- దాచేపల్లి, నాదెండ్ల, మాచవరం కారంపూడిలలో ఘటనలు
- గ్రామగ్రామాన 144 సెక్షన్
- గ్రామాల్లో పరిస్థితులపై ఎస్పీ, ఐజీ పర్యవేక్షణ

తెలుగుదేశం పార్టీ నాయకులు అరాచకానికి తెగబడ్డారు. పల్నాడులోని అనేక పల్లెల్లో ఫ్యాక్షన్‌తో విధ్వంసం సృష్టిస్తున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారు. దాచేపల్లి, నాదెండ్ల మాచవరం, కారంపూడిల్లో రెచ్చిపోయి పలువురు నాయకులపై హత్యాయత్నా లకు పాల్పడ్డారు. ఈ దాడులను నియంత్రించేందుకు పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఎస్పీ బిందుమాధవ్, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

దాచేపల్లి/మాచవరం/నాదెండ్ల/కారెంపూడి

కారులో వెంటాడి హత్యాయత్నం

నాదెండ్ల మండలం అప్పాపురంలో వైఎస్సార్ సీపీ నాయకుడిపై టీడీపీ వర్గీయులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలింగ్ రోజున ఎస్సీ, ఎస్టీ వర్గీ యులు ఫ్యాన్ గుర్తుకు ఓటేశారన్న అక్కసుతో టీడీపీ నేతలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత, మాజీ మండల ఉపాధ్యక్షుడు కోయలమూడి సాంబశివరావుతోపాటు మరి కొందరిపై కర్రలు, కత్తులతో మంగళవారం రాత్రి దాడికి యత్నించారు. కారులో వెంటపడ్డారు. భయంతో సాంబశివరావు పరుగులు తీసి ఓ ఇం ట్లోకి వెళ్ళి తలుపులు మూసివేశారు. అదే సమ యంలో టీడీపీ నేతలు వచ్చిన ఏపీ16డీఎల్7033 నంబరు గల కారు వీధి మలుపులో గుంటలో పడి ఇరుక్కుపోయింది. బుధవారం సాయంత్రం వరకూ కారు అక్కడే ఉండిపోయింది. ఘటనపై సాంబశివరావు, మరికొందరు కలిసి తమపై హత్యాయత్నానికి యత్నించిన టీడీపీకి చెందిన 22 మందిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైఎస్సార్ సీపీ మండల నేతలపై హత్యాయత్నం



టీడీపీ పచ్చమూకల దాడిలో గాయపడిన చౌదరి సింగరయ్య, దారం లక్ష్మిరెడ్డి



వైఎస్సార్ సీపీ మాచవరం మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, ఆ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, మరి కొందరిపై టీడీపీ పచ్చ మూకలు హత్యాయత్నానికి తెగబడ్డాయి. మంగళ వారం కొత్తగణేశునిపాడులో టీడీపీ శ్రేణుల దౌర్జన్యకాండను నిరసిస్తూ గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నర్సరావుపేట పార్లమెం ట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ గ్రామానికి వచ్చారు. బాధితులకు బాసటగా నిలిచారు. వీరి రాకను జీర్ణించుకోలేని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేష్‌రెడ్డి, అనిల్‌ను అడ్డగించి వారితో పాటు ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై కర్రలు, ఇనుపరాడ్లతో దాడి చేశారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు మాచవరం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వైఎ స్సార్ సీపీ నేతలు అనంతరం రాత్రి పార్టీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్యను ఆయన స్వగ్రామం మల్లవోలులో దింపేందుకు కారులో బయలుదేరారు. తహసీల్దార్ కార్యా లయం వద్దకు రాగానే అప్పటికే దారి కాచి ఉన్న టీడీపీ మూకలు కారును అడ్డగిం చారు. వైఎస్సార్‌సీపీ నేతలు చౌదరి సింగ రయ్య, లక్ష్మిరెడ్డి కారు దిగుతుండగనే కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి తెగ బడ్డారు. మాచవరం వైపు నుంచి వచ్చిన మరి కొంత మంది కారు అద్దాలు పగలగొట్టారు. ఘటనలో చౌదరి సింగరయ్యకు కాలు, చేయి విరగగా, దారం లక్ష్మిరెడ్డి కుడి చేయి విరిగింది. ఈ హఠాత్పరిణామంతో మరో ముగ్గురు యువ నాయకులు పోలీస్‌స్టేషన్ వైపు పరిగెత్తి పోలీసులకు విషయం చెప్పారు. పోలీసుల రాకను గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఘటనా స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్నవారిని ప్రైవేటు వాహనంలో పిడుగురాళ్ల ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సింగరయ్యను మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. దారం లక్ష్మిరెడ్డి ఫిర్యాదు మేరకు గడిపూడి శ్రీకాంత్‌తోపాటు 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అమీనుద్దీన్ తెలిపారు.

ప్రజలంతా పోలీసులకు సహకరించాలి



పోలీస్ అధికారులకు సూచనలు చేస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

రెంటచింతల: ప్రజలందరూ సమన్వయం పాటించి పోలీసులకు పూర్తిగా సహకరిం చాలని ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. బుధవారం రెంటచింతలలో అమలు చేస్తున్న 144 సెక్షన్‌పై అడిషనల్ ఎస్పీ రమణమూర్తితో సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ అల్ల ర్లకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని తుమృకోట, జెట్టిపాలెం, పాలువాయిగేటు, రెం టాల గ్రామాల్లోనూ పరిస్థితి ఉద్రిక్తంగా ఉం డడంతో రెంటచింతలలోని వ్యాపార సంస్థలను మూయించామని వెల్లడించారు. రెంటాల గ్రామంలో ప్రత్యేక పోలీసు బలగాలు మోహ రించాయని వివరించారు. అల్లర్లకు బాధ్యులను త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు. మండలంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని అడిషనల్ ఎస్పీ రమణమూర్తి ఐజీకి వివరించారు. ఏఎస్పీ మంగళవారం రాత్రి నుంచి ఇక్కడే ఉంటూ తుమృకోట, పాలువా యిగేటు, జెట్టిపాలెం, రెంటాల. గోలి, రెంట చింతల గ్రామాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

కారంపూడిలో 500 మంది పచ్చమూకల వీరంగం

కారంపూడిలో బుధవారం 500 మంది టీడీపీ కార్య కర్తలు విధ్వంసం సృష్టించారు. కర్రలు, రాడ్లతో గ్రామంపై పడి కనపడిన ప్రతి వైఎస్సార్ సీపీ నాయకుని వాహనాన్ని తగులబెట్టారు. పలు కార్ల అద్దాలు ధ్వంసం చేశారు. చివరకు అపార్టమెంట్‌లో ఇతర కనపడని ప్రాంతాలలో పెట్టిన వాహనాలనూ వెతికి మరీ ధ్వంసం చేశారు. రెడ్డి టీస్టాల్ వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ నాయకుల బైక్‌లు తగలబెట్టడం తోపాటు జీవనోపాధి కోసం పోలిరెడ్డి ఏర్పాటు చేసు కున్న టీ షాపునూ ధ్వంసం చేశారు. పెయింటర్‌గా జీవనోపాధి సాగిస్తున్న కటికల కుమార్ వేసుకున్న రేకుల షెడ్డునూ కూల్చారు. ముస్లిమ్ సోదరుల జేసీబీ అద్దాలను పగులగొట్టారు. ఎస్సీ కాలనీ మీద పడి చంపుతామంటూ వీరంగం సృష్టించారు. ఆర్య వైశ్య నేత చీతిరాల కోటేశ్వరరావు ఇంటి అద్దాలను పగులగొట్టారు. అతని స్కూటీని రోడ్డుపైకి ఈడ్చు కొచ్చి నిప్పుపెట్టారు. వైఎస్సార్ సీపీ నాయకుడు వడ్డెర సంఘం నాయకుడు నిర్వహిస్తున్న బైక్ కన్సల్ టెన్సీలోని బైకులన్నిం టినీ కాల్చి వేశారు. వైఎస్సార్ సీపీ మం డల కార్యదర్శి పాతూరి రామిరెడ్డి ఇం టిపైనా టీడీపీ రౌడీ మూకలు దాడులకు తెగబడ్డారు. ఎంపీపీ బొమ్మిన సావిత్రికి చెం దిన పాలకేంద్రం పైనా, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఇల్లు, వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ కార్య దర్శి కొమ్ము చంద్రశే ఖర్, మండల యువ జన విభాగం అధ్య క్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి ఇళ్లపైనా రాళ్లు రువ్వారు. చంపుతామని బెదిరించారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంపై విసిరిన రాళ్లు, కర్రలు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం : ఎస్పీ బిందుమాధవ్



మాచర్ల: ఎన్నికల సమయంలో హింసాత్మక ఘట నలకు పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ స్పష్టం చేశారు. బుధవారం మాచర్లలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ విధించినట్టు వివరించారు. దాడులు చేసిన కేసులో పలువురిని అదుపులోకి తీసుకున్నామని, విచారణ తర్వాత తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పరిస్థి తుల బట్టి మాచర్ల, నర్సరావుపేట ప్రాంతాలలో 20కిపైనే కేసులు నమోదు చేశామన్నారు. పల్నా డులో జరిగిన హింసాత్మక ఘటనలను పోలీ సులు పట్టించుకోలేదనే ఆరోపణలు వాస్తవం కాదని స్పష్టం చేశారు. రోడ్లపై ఇష్టానుసారంగా తిరిగితే తీవ్రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతత నెలకొనే వరకు 144 సెక్షన్ పొడిగిస్తామని వెల్లడించారు. రెండు వేల మంది పోలీసులతో నిరంతరం గస్తీ ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పర్యవేక్షణలో పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు.

వైఎస్సార్ సీపీకి పనిచేశాడని దాడి

దాచేపల్లి మండలంలోని మాదినపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త దొండేటి ఆదిరెడ్డిపై టీడీపీ నాయకులు కర్రలు, ఇనుపరాడ్లతో బుధవారం దాడి చేశారు. ఈ ఘటనలో ఆదిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఆదిరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం.. పోలింగ్ రోజున ఆదిరెడ్డి వైఎస్సార్ సీపీ తరుపున పని చేశారు. పోలింగ్ రోజునే ఆదిరెడ్డితో టీడీపీ నాయకులు వాగ్వివాదానికి దిగారు. పోలింగ్ ముగిసిన తరువాత గ్రామంలో పరిస్థితి బాగోలేకపోవటంతో ఆదిరెడ్డి రెండు రోజుల పాటు వేరే గ్రామంలోని బం ధువుల ఇళ్ల వద్ద తలదాచుకున్నాడు. బుధవారం ఉదయం మాదినపాడు చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు 30 మంది కర్రలు, ఇనుపరాడ్లతో ఆదిరెడ్డిపై దాడి చేశారు. ఘటనలో ఆదిరెడ్డి తలకు బలమైన గాయా లయ్యాయి. సొమ్మసిల్లిపడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నేతలు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు గ్రామానికి చేరుకుని ఆదిరెడ్డిని చికిత్స నిమిత్తం పిడుగురాళ్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. ఆదిరెడ్డి తలలో నరాలు తెగి రక్తప్రసరణ నిలిచినట్లుగా వైద్యులు గుర్తించారు. రెండు మేజర్ సర్జరీలు చేయాలని చెబుతున్నారు. ఆదిరెడ్డిపై దాడిచేసిన టీడీపీ నాయ కులను తక్షణమే అరెస్ట్ చేయాలని కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు సీఐ ఎ.సురేంద్రబాబు చెప్పారు.

అందరికీ పరమేశ్వరుడి ఆశీస్సులుండాలి



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సజ్జల దంపతులు, వరప్రసాదరెడ్డి దంపతులు



పూర్ణాహుతిలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సజ్జల దంపతులు

శ్రీ మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీయాగం పూర్ణాహుతిలో పాల్గొన్న సజ్జల దంపతులు

సాక్షి,అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజాహిత పాలన కొనసాగాలని, ఆయనకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ.. 41 రోజు లుగా 45 మంది వేద పండితులతో బ్రహ్మశ్రీ నల్ల పెద్ది శివరామ ప్రసాద్ శర్మ, గౌరావఝల నాగేంద్ర శర్మ, నల్లపెద్ది సాయి కార్తీక్ ఆధ్వర్యంలో తాడేప ల్లిలో నిర్వహించిన మహారుద్ర సహిత రాజశ్యా మల సహస్ర చండీయాగం పూర్తయింది. బుధ వారం పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పూజ చేసిన తర్వాత వారి ప్రతినిధిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, సజ్జల లక్ష్మి దంపతుల చేతుల మీదుగా పూర్ణాహుతి కార్యక్రమం సంపూర్ణం చేశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర సంక్షేమం కోసం పేదల అభ్యున్నతి కోసం నిరంతర కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగాలని ఆకాంక్షతో చండీయాగం ప్రారంభిం చామన్నారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు, రాజ శ్యామల దేవీ ఆశీస్సులు రాష్ట్రానికి, సీఎం జగన్ కుటుంబానికి కలకాలం ఉండాలని ఆకాంక్షించా మన్నారు. కార్యక్రమంలో శ్రీ మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీయాగం నిర్వాహకులు డాక్టర్ ఆరిమండ వరప్రసాద రెడ్డి, ఆరిమండ విజ యశారదా రెడ్డి దంపతులు, రక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడమట సురేష్ బాబు, పడమట స్నిగ్ధ, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు జీజీహెచ్‌లో చికిత్స

ప్రాథమిక చికిత్స అనంతరం పలువురు డిశ్చార్జ్



స్వల్పంగా గాయపడిన కన్నెగంటి శ్రీనివాస్



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న లిప్సికా



గాయపడిన రాజ్యలక్ష్మి

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): ట్రావెల్స్ బస్– టిప్పర్ లారీ దగ్ధమైన ఘటనలో గాయపడిన పది మంది క్షతగాత్రులను మెరు గైన వైద్యసేవలు నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తర లించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని డిశ్చార్జ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. చిలకలూరిపేట పసుమర్రు వద్ద బుధవారం తెల్లవారుజామున ట్రావెల్స్ బస్– టిప్పర్ లారీ దగ్ధమయ్యాయి. ఈ దుర్ఘటనలో గాయాలైన బాపట్ల జిల్లా చిన్న గంజాం మండలం నీలాయపాలెం గ్రామానికి చెందిన కన్నె గంటి శ్రీనివాస్, కన్నెగంటి లిప్సికా, తాటి రాజ్యా లక్ష్మీ, తేజశ్విని, జి.ఉదయభాను, కె.వెంకట్రావుతో పాటు మరో నలుగురిని 108 అంబులెన్సుల్లో హుటాహుటిన గుంటూరు జీజీహెచ్‌కు తీసుకువ చ్చారు. అత్యవసర సేవల చికిత్సా విభాగంలో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇం దులో అత్యంత స్వల్పంగా గాయపడిన వారు ఉద యమే డిశ్చార్జ్ కాగా, కన్నెగంటి లిప్సికా, తాటి రాజ్యాలక్ష్మి, తేజస్వినికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు. అనంతరం సిటీ స్కానింగ్, ఎక్సరే, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించారు. మెరుగైన చికిత్స అనంతరం వారిని డిశ్చార్జ్ చేశారు. దొప్పలపూడి భావనను మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు నగరంపాలెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా జరిగిన దుర్ఘటనతో ఆమె ఆందోళనకు గురైనట్లు వైద్యులు తెలిపారు.

ఓటేసేందుకు వచ్చి వెళ్తుండగా దుర్ఘటన

13న జరిగిన ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు సొంతూ రుకు వచ్చినట్లు క్షతగాత్రుడు కన్నెగంటి శ్రీనివాస్ తెలిపారు. తమ కుటుంబ సభ్యులు, సోదరుడు వెంక టేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి బస్‌లో హైదరాబా ద్‌కు తిరిగి బయలుదేరామని, ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చిందని, బస్ దగ్ధమవుతుండటంతో హుటాహు టిన దిగి పరుగులు తీశామని పేర్కొన్నారు. భార్య, కుమార్తె కూడా గాయపడ్డారని, వారికి చిలకలూ రిపేట జీజీహెచ్‌లో చికిత్స అందించారని వెల్లడించారు. తనకు స్వల్ప గాయమైందని చెప్పారు.

క్లుప్తంగా

18న పవర్ లిఫ్టర్ల ఎంపిక

మంగళగిరి: పట్టణంలోని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యాలయంలో ఈనెల 18న గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మెన్, ఉమెన్ మాస్టర్స్ ఎక్యుప్డ్ బెంచ్ ప్రెస్-2024 సెలక్షన్ పోటీలు నిర్వహించనున్నట్లు పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సుభాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలకు హాజరయ్యే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ప్రాక్టీస్ కిట్లతో హాజరు కావాలని కోరారు. జిల్లా పోటీలకు ఎంపిక చేసిన జట్టు ఈనెల 29 నుంచి 31 వరకు మంగళగిరిలో జరిగే రాష్ట్రపోటీల్లో పాల్గొంటుందని వివరించారు.

లారీ ఢీకొని ఇద్దరి మృతి



ఫిరంగిపురం: ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందిన ఘటన మండలంలోని ఫిరంగిపురం గ్రామశివారులో బుధవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గొల్లపాలెం గ్రామానికి చెందిన కార్పెంటర్ జి.రాజేంద్ర ప్రసాద్ (35), పెయింటర్ ఎం.దుర్గాప్రసాద్ (37) కూలిపనుల నిమిత్తం ఉదయం గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వీరిని గుంటూరు నుంచి నరసరావుపేటకు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడనే మృతి చెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆదినారాయణ ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాలను గుంటూరు జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

రేపు పవర్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక పోటీలు

సత్తెనపల్లి: స్థానిక పవర్ హౌస్ ఫిట్‌నెస్ జిమ్‌లో 17న పవర్ లిఫ్టింగ్ పోటీల పల్నాడు జిల్లా జట్ల ఎంపిక జరుగుతుందని జనరల్ సెక్రటరీ పసుపులేటి సురేష్ బుధవారం తెలిపారు. క్రీడాకారులంతా ఆ రోజు ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని ఆయన సూచించారు. అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చని, ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 29, 31వ తేదీల్లో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహణలో మంగళగిరిలో నిర్వహించనున్న రాష్ట్ర సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ (ఓపెన్) ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలు - మాస్టర్స్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 891942 8752 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నేటి నుంచి ఏపీఈఏపీ సెట్

- నేడు, రేపు అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు
- 18 నుంచి 23 వరకు ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు
- కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలు
- ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా నిర్వహణ
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 24 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- హాజరు కానున్న 25వేల మందికిపైగా విద్యార్థులు



ఏపీ ఈఏపీ సెట్‌కు హాజరయ్యేందుకు వచ్చిన విద్యార్థులు (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీ ఈఏపీ సెట్-2024) గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఏపీ ఈఏపీ సెట్ (పాత ఎంసెట్)లో భాగంగా గురు, శుక్రవారాల్లో జరగనున్న అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తొమ్మిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే ఈనెల 18 నుంచి 23 వరకు ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో జరగనున్న పరీక్షలకు గుంటూరు జిల్లా పరిధిలో 15 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ ఒక్కో విడత ఆన్‌లైన్ పరీక్షకు 100 నుంచి 200 మంది వరకు విద్యార్థులను కేటాయించారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, విద్యార్థులు కనీసం రెండు గంటల ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంది. ఉదయం 9 గంటలు, మధ్యాహ్నం 2.30 గంటలకు కచ్చితంగా ఆన్‌లైన్‌లో పరీక్షను ప్రారంభించాల్సి ఉన్న దృష్ట్యా, విద్యార్థులు నిముషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిబంధనల్లో పొందుపర్చింది. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతోపాటు పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు నుంచి ఆన్‌లైన్ టెస్ట్ పూర్తి చేయడంలో పాటించాల్సిన నిబంధనలు, జాగ్రత్తలను ఇన్విజిలేటర్లు వివరిస్తారు. అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజినీరింగ్ పరీక్షలకు 25వేల మందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. కాగా ఏపీ ఈఏపీ సెట్ ద్వారా విద్యార్థులకు ఇంజినీరింగ్ (బీటెక్), బయోటెక్నాలజీ, డెయిరీ టెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బీఎస్సీ (అగ్రికల్చర్), హార్టీకల్చర్, బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండరీ, బ్యాచిలర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, బీ.ఫార్మసీ, ఫార్మ్.డి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

ఏపీ ఈఏపీ సెట్‌కు హాజరయ్యే విద్యార్థులు రెండు గంటల ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంది. హాల్ టికెట్, ఐడీ కార్డు, పెన్సిల్ మినహా ఇతర ఎటువంటి వస్తువులను తమ వెంట తీసుకురాకూడదు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరు. పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించే ముందు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నారు.

- పరీక్ష కేంద్రానికి బయలుదేరే ముందుగా హాల్ టికెట్‌పై పరీక్ష వివరాలు, కేంద్రం పేరు, సమయం, తేదీ, ఇతర వివరాలను అభ్యర్థులు క్షుణ్ణంగా పరిశీలించాలి.
- హాల్ టిక్కెట్‌తో పాటు ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును వెంట తీసుకెళ్లాలి (ఆధార్, పాన్ కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్)
- ఏపీ ఈఏపీ సెట్ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింటవుట్, బ్లూ/ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందిన వారైతే గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించిన కుల ధ్రువీకరణ పత్రం కాపీని వెంట తీసుకుని వెళ్లాలి.
- ఆన్‌లైన్ ఆప్లికేషన్ ప్రింటవుట్ కాపీ దిగువున ఫోటో అతికించి, కళాశాల ప్రిన్సిపాల్, గెజిటెడ్ అధికారి నుంచి సంతకం తీసుకోవాలి. హాల్ టిక్కెట్‌పై అనవసరంగా ఎటువంటి రాతలు రాసినా, పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోతారు.
- పరీక్షా కేంద్రంలో విద్యార్థి సంతకంతో పాటు ఎడమ చేతి బొటన వేలి ముద్రను పరీక్ష హాలులో ఇన్విజిలేటర్ పర్యవేక్షణలో వేయాలి.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో దోనేపూడి వాసి

కొల్లూరు : ఫోన్ పౌచ్ బుక్ చేసుకున్న వ్యక్తి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని రూ. లక్షలు కోల్పోయిన ఘటన మండలంలోని దోనేపూడిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. దోనేపూడికి చెందిన కొల్లి కల్యాణ్ కుమార్ ఈనెల మూడున షిప్ రాకెట్ అనే ఓ యాప్‌లో సెల్ ఫోన్ పౌచ్ బుక్ చేసుకున్నాడు. ఈనెల 8న ఆయన బుక్ చేసిన ఆర్డర్ వచ్చింది. పార్శిల్ విప్పి చూడగా తాను ఎంపిక చేసుకున్న కలర్ కాకుండా వేరేది ఉండటంతో అదే రోజు యాప్‌లో రిటర్న్ చేశాడు. అయితే, మంగళవారం మధ్యాహ్నం కల్యాణ్ కుమార్ సెల్‌కు వాట్సప్ కాల్ చేసిన సైబర్ కేటుగాళ్లు పౌచ్‌కు చెల్లించిన నగదు తిరిగి జమచేస్తామని నమ్మబలికారు. ఆయన మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నంబర్ తెలపాలని కోరడంతో, బాధిత వ్యక్తి ఓటీపీ నంబర్‌ను కాల్ చేసిన వ్యక్తులకు తెలిపాడు. నంబర్ చెప్పిన నిమిషాల వ్యవధిలోనే అతని ఖాతా నుంచి రూ. 1,38,500 మాయం అయ్యాయి. మోసపోయానని గమనించి కల్యాణ్ కుమార్ పోలీసుల్ని ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొల్లూరు ఎస్ఐ రవీంద్రరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

డెంగీపై అశ్రద్ధ వద్దు

వైద్య ఆరోగ్య శాఖ జేడీ అర్జునరావు

నరసరావుపేట: డెంగీపై అశ్రద్ధ వద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.అర్జునరావు సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా, దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రవీంద్ర రత్నాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో మంచినీటిలో దోమలు గుడ్లు పెట్టడం ద్వారా సంతానోత్పత్తి చేసి డెంగీ వ్యాధిని వ్యాపింప చేస్తాయని వివరించారు. వారానికి మించి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే భావించి పనికిరాని వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలని, వాడుకునే పాత్రలపై మూతలు పెట్టాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడటం, పొడవాటి దుస్తులు ధరించడం, మొస్కిటో రెపెల్లెంట్ వాడటం ద్వారా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని వివరించారు. కార్యక్రమంలో డెప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కె.హనుమకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.గీతాంజలి, డాక్టర్ మురళీకృష్ణ, సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

యువకుడి బలవన్మరణం

పెనమలూరు: మండలంలోని తాడిగడపలో నివాసం ఉంటున్న యువకుడు పరీక్షల ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. పెనమలూరు సీఐ టి.వి.వి.రామారావు కథనం మేరకు.. బాపట్ల జిల్లా వలపర్ల గ్రామానికి చెందిన తాడికొండ గణేష్‌ఆనంద్ (19) కేఎల్ యూనివర్సిటీలో బీబీఏ చదువుతూ, తాడిగడపలో అద్దెకు ఉంటున్నాడు. ఈ నెల ఏడో తేదీన నాయనమ్మకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో స్వగ్రామానికి వెళ్లి తిరిగి ఎనిమిదో తేదీన తాడిగడప వచ్చాడు. అయితే, ఎలుకల మందు తిని అపస్మారకస్థితిలో ఉండటంతో మిత్రులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తండ్రి శ్రీనివాసకుమార్ వచ్చి అతడ్ని స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. పరీక్షల ఒత్తిడి కారణంగా ఎలుకల మందు తాగానని గణేష్ ఆనంద్ కుటుంబ సభ్యులకు తెలిపాడు. మెరుగైన వైద్యం కోసం అతడ్ని కుటుంబ సభ్యులు ఒంగోలు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రెండు రోజుల కిందట మృతి చెందాడు. ఈ సమాచారం పెనమలూరు పోలీసులకు అందడంతో కేసు నమోదు చేశారు.

ఇసుక దిబ్బలు తగిలి నదిలో నిలిచిన లాంచీ



ఇబ్రహీంపట్నం: గుంటూరు జిల్లా రాయపూడి నుంచి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం వస్తున్న లాంచీ ఫెర్రీ సమీపంలో ఇసుక దిబ్బలు తగిలి నది మధ్యలో నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న వెస్ట్ జోన్ ఏసీపీ మురళీకృష్ణారెడ్డి, సీఐ ఎం.సత్యన్నారాయణ స్థానిక మత్స్యకారులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో మరో లాంచీని ఒడ్డుకు చేర్చారు. లాంచీలో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. వీరిలో బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు చెందిన ఇబ్రహీంపట్నం బంధువులు కూడా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. లాంచీ క్షేమంగా ఒడ్డుకు చేరడంతో ప్రయాణికులు వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. రాయపూడి నుంచి లాంచీ చివరి ట్రిప్పు కావడం వలన రాత్రి సమయం కావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



ఈశ్వర కృష్ణప్రసాద్ మృతదేహం

నాదెండ్ల: రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చిలకలూరిపేట-నరసరావుపేట మార్గంమధ్యలో కనపర్రు బాలయేసు చర్చి సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ జె. బలరామ్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నరసరావుపేట సాయినగర్‌కు చెందిన కమ్మ శివరాంప్రసాద్, సత్యవతిల ఏకైక కుమారుడు ఈశ్వర కృష్ణప్రసాద్ (21) బెంగుళూరులో ఈ ఏడాది మార్చిలో బీటెక్ పూర్తి చేశాడు. స్వగ్రామానికి వచ్చి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. చిలకలూరిపేటలో ఉంటున్న అమ్మమ్మను మంగళవారం ఉదయం చూసి తిరిగి బుల్లెట్‌పై నరసరావుపేట వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్జిన్‌లో నిలిపి ఉన్న ఆటో ప్రయాణికుల్ని దించి తిరిగి రోడ్డు ఎక్కే క్రమంలో బుల్లెట్ వాహనానికి తగిలింది. దీంతో ఈశ్వరకృష్ణప్రసాద్ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంలో నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఒక్కగానొక్క కుమారుడి మృతితో శోక సంద్రం

నరసరావుపేట సాయినగర్‌లో నివాసం ఉండే కమ్మ శివరాంప్రసాద్ నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా, ఆయన భార్య సత్యవతి నరసరావుపేట ఏరియాలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. వీరికి ఒక్కగానొక్క కుమారుడు ఈశ్వరకృష్ణప్రసాద్. త్వరలో మంచి ఉద్యోగం సాధిస్తాడనుకున్న క్రమంలో రోడ్డు ప్రమాదం కుమారుడిని బలి తీసుకోవడంతో ఆ దంపతులు తల్లడిల్లిపోతున్నారు. కుమారుడు మృత్యువాతపడటంతో వారి ఆశలు ఆవిరయ్యాయి.

నిడుముక్కలలో కొనసాగుతున్న పోలీసు పికెట్



నిడుముక్కల(తాడికొండ): తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో జరిగిన ఇరువర్గాల దాడిలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడి సమయంలో అక్కడికి వెళ్లిన సీఐ సీహెచ్ ప్రభాకర్‌పై రాళ్ళ దాడి జరగడంతో రాయి కాలికి తగిలి బలమైన గాయమైంది. దీంతో ఆయన తాత్కాలిక సెలవుపై వెళ్ళారు. పోలింగ్ రోజు బూత్ వద్ద జరిగిన దాడిలో బండ్ల సాంబశివరావు తలకు బలమైన గాయం కాగా ఆయన ఆసుపత్రిలో చికిత పొందుతున్నారు. పోలింగ్ అనంతరం సర్పంచ్ మాదాసు రత్నకుమారి తదితరులు కమ్యూనిటీ హాల్ వద్ద కూర్చొని విశ్లేషించుకుంటుండగా ఓ సామాజిక వర్గానికి చెందిన గుజ్జర్లపూడి నాగ స్వరూప అనే మహిళ సర్పంచ్‌తో పాటు పలువురిని కులం పేరుతో దూషిస్తూ తన భర్తతో కలిసి దాడికి దిగడంతో వారికి మద్దతుగా పలువురు దాడికి దిగి రాళ్ళు రువ్వడంతో పాటు కర్రలతో దాడి జరగడంతో గాయాలపాలయ్యామని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో టీడీపీ ఓటమి తప్పదని గ్రహించిన వారు తాము వైఎస్సార్ సీపీకి ఓట్లు వేశామనే అక్కసుతో దాడులు చేస్తున్నారని అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు కొనసాగుతోంది.

నాటకాలతో సమాజానికి మంచి సందేశం



నలుగురికి స్మారక పురస్కారాలు అందజేత

- మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు
- నలుగురికి వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారాలు



డాక్టర్ శంకరనారాయణకు సన్మానం

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): నాటక రంగం ద్వారా నాటకాలు ప్రదర్శిస్తూ మనస్సుకు హత్తుకునేలా సమాజానికి చక్కటి సందేశాలను అందిస్తున్నారని మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు కొనియాడారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో యువ కళావాహిని నిర్వహణలో వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారాల ప్రదానం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వేర్వేరు రంగాల్లో పేరుగడించిన వ్యక్తులను గుర్తించి సన్మానం చేయడం శుభపరిణామమన్నారు. కళాకారులను సన్మానించిన సారిపల్లి కొండలరావు, యువ కళావాహినిని ఆయన అభినందించారు. సభకు సంస్థ అధ్యక్షుడు లంకా లక్ష్మీ సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. పురస్కారాలు అందుకున్న వారిలో హాస్యరస సార్వభౌమ డాక్టర్ శంకరనారాయణ, లఘు చిత్ర దర్శకుడు గుమ్మడి ప్రేమ్‌చంద్, ప్రముఖ రంగస్థల నటి లహరి, ప్రముఖ రంగస్థల / పౌరాణిక నటుడు ముప్పా పెద బాపిరెడ్డిలు ఉన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పి.లీలావతి, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు కావూరి సత్యనారాయణ, మేకల మోహనరావు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి పూటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సింహ ప్రసాద్ రచనతో వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన మూల్యం నాటిక ప్రదర్శన సందేశాత్మకంగా సాగగా, సంస్థ కార్యదర్శి జి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులకు జాతీయ పతకాలు



అథ్లెట్ రేష్మి



మొహిద్దీన్

గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఇటీవల భువనేశ్వర్‌లో జరిగిన 27వ జాతీయ సీనియర్ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్ పోటీల్లో గుంటూరుకు చెందిన అథ్లెట్ రేష్మి బంగారు, మొహిద్దీన్ హైజంప్‌లో కాంస్య పతకాలను గెలుపొందారని అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా వీరిద్దరూ జాతీయ పోటీల్లో నిలకడగా రాణిస్తున్నారని వివరించారు.

రేపు అండర్-17 జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక

అండర్-17 బాలబాలికల జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక నిర్వహిస్తామని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.రేవతి, జి.ఆంజనేయులు బుధవారం తెలిపారు. ఈ పోటీలను శుక్రవారం సాయంత్రం 7 గంటలకు అంకిరెడ్డిపాలెంలో నిర్వహిస్తామని వివరించారు. ఎంపిక చేసిన జట్టును ఈ నెల 21 నుంచి 24 వరకు విజయవాడలో నిర్వహించే రాష్ట్ర పోటీలకు పంపిస్తామన్నారు. వివరాలకు 99120 93005 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSIONS

■ Victoria & TVS paramedical college. Eligibility: inter pass Diploma courses: DMLT DMIT, DANS, Dialysis, OT, Cath lab, Perfusion, Respiratory therapy Radio Therapy, MPHW. Cont: 9848134028, 8332004478

SINGLE SITTING

■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A., BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs /Back Logs) from recognised Universities. Exams in May/June Cont: ✆ : 73383 76874

REAL ESTATE

■ గుంటూరు మేడికొండూరు దగ్గరలోని మండపాడు గ్రామం పరిధిలో రోడ్డు ప్రక్కనే 5 1/2 సెంట్లు మరియు 1.30 సెంట్లు వ్యవసాయ భూమి మరియు 12 సెంట్లు పెంకుటిల్లు అమ్మబడును. 8074296586

■ గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో /ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299

WANTED

■ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, కేర్‌టేకర్స్ కావలెను. ఫోన్: 8297528440, 8309062183

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు పేరేచర్ల హౌసింగ్ బోర్డ్, నవభారత్‌నగర్, గుంటూరు, చినపలకలూరులలో సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 7386743664, 7386585946

■ కార్తికేయ డెవలపర్స్ వారి సంస్థలో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. TA + ఇన్సెంటివ్స్ కలవు. 8074999342

■ Wanted Mathematics (I.I.T) English (X-Class) Salary: 25,000 - 30,000/- Free Quarters Available. Viswasanthi E/M School, Bhatiprolu-522256. Bapatla Dt. Attend / Contact-9490847464/ 9505663322

■ 10th,ఇంటర్‌కు,ఇంగ్లీష్,హిందీ,తెలుగు, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్‌కు & కంప్యూటర్ ఫ్యాకల్టీస్, టెలికాలర్స్, P/F రిసెప్షనిస్ట్ కావలెను లేడీస్‌కు ప్రాధాన్యం,బ్రాడీపేట,గుంటూరు. 8639024439

■ 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్ Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. 99632 55441

■ Wanted teacher LKG to 10th class Viswajanani High School, Sangadigunta, Indira Colony 6th Line, Guntur. 855 893 767

■ గుంటూరులోని ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. వర్క్ టైం: 10AM-6PM మంచిజీతం, అర్హత:డిగ్రీ ✆9052614217, 9491583858

■ మహిళలకు గోల్డెన్ ఛాయిస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో ఇన్సూరెన్స్,డిస్ట్రిబ్యూషన్, సేల్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ స్త్రీ/పు జీతం+INC+కమీషన్ ఇన్‌కోర్‌కాల్. 9849839400

■ St'Ann's Junior College for Girls Ponnapalli, Cherukupalli Wanted qualified and experienced lecturers of Maths & Science Subjects. 7032362156, 8121824397

■ Wanted Trained or Untrained Women Teachers for 1st & 2nd Class. GNR Model School, Guntur-6 Sal:15K ✆9394795936, 9989582879

■ కృష్ణసాయి క్లాతింగ్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్ & హెల్పర్స్ స్త్రీ పురుషులు కావలెను. మంచి జీతం. ఇంట్రెస్ట్ ఉన్నవారు మాత్రమే సంప్ర. నాయక్ హోటల్ సెంటర్, లక్ష్మీపురం. 96521 61223

■ ప్రముఖ సంస్థలో కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. పార్ట్ టైం/ ఫుల్ టైం కలదు. 8121502699 / 9985895737

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం:10,000/- + TA+DA ✆ 81850 46367

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (పురుషులు మాత్రమే) ఆకర్షణీయమైన జీతం, గుంటూరు సిటీ వారికి ప్రాధాన్యత. 9989893331, 8885640464

■ విజయవాడలో పెద్దవారిని/బెడ్ పేషెంట్లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F ఆయాలు, నర్సులు కావలెను. వసతి + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 98850 25559

■ సాయి శ్రీ కన్‌స్ట్రక్షన్ నందు పర్మినెంట్ ఎంప్లాయిగా పనిచేయుటకు IT Returns, GST ఫైలింగ్ చేయుటకు అనుభవం గల Male / Female అకౌంటెంట్ కావలెను. ఫోన్ : 96826 65527

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217

■ నర్సరావుపేట, యలమంద టౌన్లో ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ 12గం, జీ: 10500, ఇన్సెంటివ్స్, ESI, PF, రూమ్ సౌకర్యం. సబ్సిడీపై భోజనం ✆ 7386688787

■ డెలివరీ బాయ్స్ కావలెను. స్థలం రేపల్లె, జీతం: 11500-13000/-. పెట్రోల్ 1 KM-3.32 PS. మొబైల్ బిల్, PF&ESI, ఇన్సెంటివ్స్. సంప్ర. 94923 42138, 88883 44059

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ: 18K. ఫోన్: 9840258899, 9640468899

■ ప్రముఖ ఎయిర్‌పోర్టులో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 85000/-. రూమ్+భోజనం ఫ్రీ. ఫోన్: 9842261084

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని కొవ్వొత్తులు, పెన్సిల్స్ తయారు చేసి మాకు ఇవ్వండి. గ్రూప్‌లకు ఉచిత శిక్షణ. ఫోన్: 9491995565

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ ఆఫీస్ అసిస్టెంట్స్, నర్సులు, లేడీ కేర్ టేకర్స్, ఆయాలు, డ్రైవర్స్, బార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391038931, 9246585901

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167541 7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఎ. 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నం.8688851234, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-23147107

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి మెసర్స్ గాయత్రి కాటన్ మిల్స్ (రుణగ్రహీత) మరియు మెసర్స్ శంకర్ కాటన్ ట్రేడర్స్, 1. శ్రీ ఇన్నమూరి సుబ్రమణ్యం తండ్రి గరటయ్య, 2. శ్రీ ఇన్నమూరి బసవయ్య తండ్రి గరటయ్య, 3. శ్రీ తటవర్తి శ్రీహరి మణికంఠ తండ్రి కొండల్ రావు, 4. శ్రీమతి ఇన్నమూరి ధనలక్ష్మి భర్త శ్రీ ఇన్నమూరి బసవయ్య, 5. శ్రీమతి ఇన్నమూరి వెంకట లక్ష్మి కుమారి భర్త ఇన్నమూరి సుబ్రమణ్యం, క్ర.సం.1,2,4 మరియు 5 నివాసం: 84-19-1536, శ్రీనివాసరావు పేట్ మెయిన్ రోడ్, 10వ క్రాస్, మసీదు ఎదుట, నిమ్మల వెంకట రమణ హౌస్ కార్పొరేటర్ హౌస్ ప్రక్కన, గుంటూరు, ఆం.ప్ర.-522004, క్ర.సం.3 నివాసం: 84-19-1536, 10వ క్రాస్, మసీదు ఎదుట, నిమ్మల వెంకట రమణ కార్పొరేటర్ హౌస్ ప్రక్కన, గుంటూరు, ఆం.ప్ర.-522004 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలు 30.04.2024 నాటికి రూ.37,11,00,000/- (ముప్పై ఏడు కోట్ల పదకొండ లక్షల రూపాయలు మాత్రమే) రాబట్టుకొనుటకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 31-05-2024న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు దిగువ పేర్కొనబడినవి:

1\. ఆస్తి ఐడి: SBIN07808007117: రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం.5642/2003 తేది: 03.12.2003 ప్రకారం ఐ.బసవయ్య పేరున ఉండి, పడమర వైపు రోడ్డు గల ఆఖరి లేన్ దక్షిణం వైపు మరియు హౌసింగ్‌బోర్డ్ కాలనీ రోడ్డుతో ఉత్తరం వైపు రోడ్డు కూడా గల, హౌసింగ్‌బోర్డు కాలనీ లాస్ట్ లేన్ వద్ద గల 192.50 చ.గ. నివాస ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: దుగ్గెంపూడి వెంకటప్పారెడ్డి ఆస్తి 28'00", పడమర: 25 అ.వెడల్పు రోడ్డు 27'00", దక్షిణం: కొనసాల భారతి ఆస్తి 63'00", ఉత్తరం: ఏపి హౌసింగ్‌బోర్డు ఆస్తి 63'00"

రిజర్వు ధర: రూ.31,00,000/-, బయానా: రూ.3,10,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.25,000/- వేలం తేది: 31-05-2024, వేలం సమయం: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ముగిసే వరకు ప్రతిబిడ్ కొరకు 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

2\. ఆస్తి ఐడి: SBIN07808007537O: సేల్ డీడ్ నం.858/2009 తేది: 02.04.2009, శ్రీ ఇన్నమూరి సుబ్రమణ్యం తండ్రి గరటయ్య పేరున ఉండి గుంటూరు జిల్లా, పిన్ కోడ్: 522017 వద్ద గల ఎ.0.515 సెంట్లు లేదా 0.208 హెక్టార్ల విస్తీర్ణం భూమి కుర్నూతల గ్రామంలో డి.నం.31/ఏ మరియు 30/బి తో గల ఖాళీస్థలం. సరిహద్దులు: తూర్పు: నరికొండ నాగేశ్వరరావుకు చెందిన భూమి, పడమర: గుమడి, సాంబయ్యకు చెందిన భూమి, దక్షిణం: 19'10"వెడల్పు మార్గం రోడ్డు, ఉత్తరం: గుంటుపల్లి కోటేశ్వరరావుకు చెందిన భూమి.

రిజర్వు ధర: రూ.21,00,000/-, బయానా: రూ.2,10,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.25,000/- వేలం తేది: 31-05-2024, వేలం సమయం: మ.12.00 గం. నుండి మ.01.00 గం. ముగిసే వరకు ప్రతిబిడ్ కొరకు 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

3\. ఆస్తి ఐడి: SBIN078080076588: శ్రీ ఇన్నమూరి బసవయ్య తండ్రి గరటయ్య పేరున ఉండి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిల్లా, నవతా ట్రాన్స్‌పోర్ట్‌కు ముందటిరోడ్డు మీదుగా షేక్ మెహరున్నీసా భర్త తండ్రి హుస్సేన్ బాబు, వార్డు నం.20 నుండి రామచంద్రాపుర అగ్రహారం, ప్లాట్ నం.1, రెండవ ప్లాట్ వద్ద గల 467.85 చ.గజాలు విస్తీర్ణం భూమి (డాక్యుమెంట్ల ప్రకారం 469 చ.గజాలు, డి.నం.58/2, పైపైషి నం.14, పట్టా నం.1053తో నివాస ఖాళీ స్థలం. 469 చ.గజాలు (225+113+65 1/2+65 1/2) సరిహద్దులు: రీసేల్ డీడ్ నం.6648/2005, 65 1/2 చ.గజాలు సరిహద్దులు: తూర్పు: గరిక సుబ్బారావు విక్రయించిన భూమి, దక్షిణం: గుడిపాటి వెంకటప్పయ్య విక్రయించినభూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: చర్చ్ స్థలం, రీసేల్ డీడ్ 6643/2005, 65 1/2 చ.గజాలు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.2, దక్షిణం: ఇతరుల భూమి, పడమర: దేవరకొండ సాయిబాబు స్థలం, ఉత్తరం: చర్చ్ స్థలం, రీసేల్ డీడ్ 6642/2005 05.05.2005, 113 చ.గజాలు, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.2, దక్షిణం: దేవరకొండ సాంబయ్య విక్రయించిన భూమి, పడమర: 30 అ. వెడల్పు రోడ్డు, ఉత్తరం: గరిక సుబ్బారావు విక్రయించిన భూమి, రీసేల్ డీడ్ 6641/2005, 225 చ.గజాలు, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.2, దక్షిణం: 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: 20 అ.వెడల్పు రోడ్డు, ఉత్తరం: గుడిపూడి వెంకటప్పయ్యకు చెందిన భూమి.

రిజర్వు ధర: రూ.51,00,000/-, బయానా: రూ.5,10,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.25,000/- వేలం తేది: 31-05-2024, వేలం సమయం: మ.01.00 గం. నుండి మ.02.00 గం. ముగిసే వరకు ప్రతిబిడ్ కొరకు 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

4\. ఆస్తి ఐడి: SBIN078080078484: గిఫ్ట్ డీడ్ నం.5353/2016, తేది:30.05.2016 ప్రకారం శ్రీమతి ఇన్నమూరి వెంకటలక్ష్మి కుమారి, భర్త ఐ.సుబ్రమణ్యం పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, అర్.అగ్రహారం టౌన్ సర్వేయర్ ఫైల్ 561/2011/టి.యస్ తేది: 03.08.2013 వద్ద గల1577 చ.గజాల విస్తీర్ణం సర్వే నం.73/2ఏ ప్రకారం డి.నం.73/ఏ, 73/2బి, పట్టా నం.1053 కలిగిన ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు: బన్నా రవిదేవరాజు మరియు ఇతరుల స్థలం, 203'03", పడమర: దేవర్‌చంద్, వల్లూరి సూర్యప్రకాశ్ బాబు అలియాస్ నాని, సంబంధంతాం రవికుమార్ ఆస్తి 206'03", ఉత్తరం: సూర్యదేవర నాగేశ్వరరావు ఆస్తి, 69'04", దక్షిణం: 40 అ.వెడల్పు కార్పొరేషన్ రోడ్డు.

రిజర్వు ధర: రూ.1,28,00,000/-, బయానా: రూ.12,80,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.25,000/- వేలం తేది: 31-05-2024, వేలం సమయం: మ.02.00 గం. నుండి మ.03.00 గం. ముగిసే వరకు ప్రతిబిడ్ కొరకు 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

5\. ఆస్తి ఐడి: SBIN078080077413: రిజిస్టర్ డాక్యుమెంట్ 9759/2014, తేది:22.07.2014 ప్రకారం శ్రీమతి ఇన్నమూరి ధనలక్ష్మి భర్త ఐ.బసవయ్య పేరున ఉండి ఆం.ప్ర. పిన్: 522004, గుంటూరు జిల్లా, గుంటూరు, సంపత్‌నగర్, లక్ష్మీ నర్సింహా ఎన్‌క్లేవ్ మెయిన్‌రోడ్డు ప్రక్కన,డోర్ నం.25-18-97/1, గుంటూరు టి.యస్.నం.660, 666 మరియు 673 పరిధిలో గల 215 చ.గజాల ఖాళీ భూమి. సరిహద్దులు: తూర్పు: సంపత్‌నగర్ మెయిన్ రోడ్డు 15'06", పడమర: శ్రీ రమణక్షేత్రం ఆస్తి 20'06", ఉత్తరం: దోర్నెల కృష్ణకుమారి ఆస్తి 102'00", దక్షిణం: కాలం రాజగోపాలకృష్ణ ఆస్తి 113'00".

రిజర్వు ధర: రూ.54,00,000/-, బయానా: రూ.5,40,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.25,000/- వేలం తేది: 31-05-2024, వేలం సమయం: మ.03.00 గం. నుండి సా.04.00 గం. ముగిసే వరకు ప్రతిబిడ్ కొరకు 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో

బిడ్ దరఖాస్తుల స్వీకరణ ఆఖరి తేది: 30.05.2024న సా.5.00 గం. వరకు.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 30.05.2024 వరకు ఏ పని రోజునైనా ఉ.11.00 గం. నుండి సా. 4.00 గం. మధ్యన.

గమనిక: 1) గ్రామపంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ ఆస్తి పన్నులు/ నీటి పన్నులు/ విద్యుత్ బిల్లు/ ఏవైనా ఇతర చట్టబద్ధ బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. 2. ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

బయానా చెల్లింపు : కాబోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కోసం మూడు పని దినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాబోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణల కోసం కాబోరు బిడ్డర్లు అథరైజ్డ్ ఆఫీసర్ కమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి.వీరభద్ర రావు, మొబైల్ నం. 8688851234, చీఫ్ మేనేజర్ శ్రీ వి.ఎస్.శ్రీనివాస్, మొబైల్ నం. 9866532454 లేదా బ్యాంక్ ఆమోదిత రికవరీ ఏజెంట్ ఆర్.వాణి, మొబైల్ నం.: 9247355191 వారిని సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) http://bank.sbi/ www.sbi.co.in (b) https://ibapi.in, https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లో ఏర్పాటు చేసిన లింకు రిఫర్ చేయండి.

తేది: 14.05.2024 ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB -II, హైదరాబాద్